నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

బుధవారం 25 అక్టోబర్ 2023 | WEDNESDAY, OCTOBER 25, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES


- వ్యవసాయానికి 3గంటల కరెంటే అంటున్నరు
- వాళ్లను నమ్మితే రాత్రిపూట లైట్లు పట్టుకొని బాయికాడికి పోయే రోజులొస్తయి
- బీఆర్ఎస్ పాలనే మనకు శ్రీరామరక్ష
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి వినోద్‌కుమార్
- బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ తరపున కథలాపూర్‌లో ప్రచారం

.. 12లో

## కాంగ్రెస్ వస్తే మళ్లీ అంధకారమే



కథలాపూర్: వృద్ధులతో మాట్లాడుతున్నరాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్

## సంజయ్.. నువ్వు చేసిందేంటో చెప్పు



కరీంనగర్: మాట్లాడుతున్న మేయర్ సునీల్‌రావు

- ఏమీ తెలియకుండా మాట్లాడద్దు
- కాళేశ్వరంపై అబద్ధాలు చెప్పద్దు
- కేసీఆర్, కేటీఆర్‌పై వాఖ్యలు సరికాదు
- నగర మేయర్ వై సునీల్‌రావు ఫైర్

.. IVలో

## మీ పోలింగ్ కేంద్రం తెలుసుకోవాలా..?




- ఓటరు సహాయ మిత్రతో వివరాలు లభ్యం
- నవంబర్ 10 నుంచి పోలింగ్ స్లిప్పుల పంపిణీ

.. IVలో




# గుండెగుండెలో గులాబీ

## బీఆర్ఎస్‌కు చెక్కుచెదరని ప్రజాదరణ

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో బీఆర్ఎస్ గడపగడపకూ చేరువైంది. నాటి ఉద్యమం నుంచి నేటి బంగారు తెలంగాణ దాకా గుండెగుండెనూ తాకింది. అందుకే ఉమ్మడి జిల్లా ప్రజానీకం ఆది నుంచీ అధినేత కేసీఆర్‌కు జైకొడుతున్నది. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుండగా, ఈ రెండు ఎన్నికలను పరిశీలిస్తే.. ప్రజాదరణ ఎంతగా ఉన్నదో అర్థమవుతున్నది. ఇదే సమయంలో గులాబీ పార్టీని ఓడించేందుకు ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ వివిధ పార్టీలతో జతకట్టినా ప్రజలు దూరం పెడుతూనే ఉన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. హస్తం పార్టీకి ప్రజల మద్దతు అంతంతే ఉండగా, కమలం పార్టీని మాత్రం దాదాపు కనుమరుగు చేశారు. ఈ నేపథ్యంలో వచ్చే నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత రెండు అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే.. 2018 – 2023 మధ్య ప్రతి నియోజకవర్గంలోనూ అంచనాలకు మించి అభివృద్ధి జరిగిందని, ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందాయని, అందుకే గతం కన్నా ఈ సారి అదనపు మద్దతు పెరుగుతుందన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన మ్యానిఫెస్టోకు ఊహించని స్పందన వస్తుండగా, అనుకున్న ప్రకారం ఓట్లు వస్తే బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లాలో మరో రికార్డును సొంతం చేసుకుంటుందని చెబుతున్నారు.

**- కరీంనగర్, అక్టోబర్ 24**
**(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

- ఏయేటికాయేడు పెరుగుతున్న మద్దతు
- 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తీర్పుతో స్పష్టం
- అందుకో లేనంత దూరంలో బీజేపీ, కాంగ్రెస్
- ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆ పార్టీలను దూరం కొట్టిన ప్రజలు
- గడపగడపకూ చేరువైన గులాబీ పార్టీ
- గడిచిన ఐదేండ్లలో ఊహించని ప్రగతి
- కండ్లముందే అభివృద్ధి, సంక్షేమం
- ఇటీవలి మ్యానిఫెస్టోపై జోరుగా చర్చ
- ఈసారి మరింత మద్దతు పెరుగుతుందనే అంచనాలు
- ప్రగతి ఫలాలు కారుకు కలిసి వస్తాయంటున్న రాజకీయ విశ్లేషకులు

..మధ్యపేజీలో

## అంబరాన్నంటిన దసరా సంబురాలు

..లోపలిపేజీల్లో

దసరా సంబురాలు అంబరాన్నంటాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సోమ, మంగళవారాల్లో ఘనంగా జరిగాయి. సోమవారం పెద్ద ఎత్తున జరగ్గా, సాయంత్రం 'రామ్‌లీల'కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆయుధ, వాహన పూజలు, దర్శనాలతో దేవాలయాలు కిటకిటలాడాయి. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మార్క్ ఫెడ్ మైదానంలో మంత్రి గంగుల కమలాకర్, గోదావరిఖనిలో ఎమ్మెల్యే కోరుకంటిం చందర్‌తో కలిసి.. కరీంనగర్‌లోని శ్రీపురం కాలనీలో రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్‌తో కలిసి మంత్రి కొప్పుల ఈశ్వర్, ఆయాచోట్ల ఎమ్మెల్యే అభ్యర్థులు, ఎమ్మెల్సీలు, జడ్పీ అధ్యక్షులు పాల్గొన్నారు. అంతా మంచే జరగాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని దుర్గాదేవిని వేడుకున్నారు.

***- కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 24***

- భక్తిశ్రద్ధలతో శమీపూజలు
- ఆకట్టుకున్న 'రామ్‌లీల'లు
- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు
- అంతటా వాహన, ఆయుధ పూజలు
- వేడుకల్లో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు



కరీంనగర్: గిద్దెపెరుమాళ్ల ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు

## బండి.. నోరు అదుపులో పెట్టుకో..

- కేటీఆర్‌ను విమర్శించే నీకు అర్హత లేదు
- ఆరోపణలు పునరావృతమైతే ఊరుకోబోం
- బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ధ్వజం

.. 3లో



కరీంనగర్: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నగర అధ్యక్షుడుచల్లా హరిశంకర్